18 సూర్య వ వసంతంలోకి ...
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 9 జనవరి 2025 పేజీలు : 11

# బోడుప్పల్‌పై హైడ్రా ఫోకస్....

**▶▶ చింతల చెరువు దగ్గర బహుళ అంతస్తుల భవనాన్ని సందర్శించిన హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ ▶▶ జంట కార్పొరేషన్లలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్యటన**

**మేడిపల్లి, మేజర్ న్యూస్(జనవరి 08):** బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల పరిధిలోని ఆక్రమణలు, చెరువు కబ్జాలపై హైడ్రా ఫోకస్ పెంచింది అందులో భాగంగానే

మిగతా 3లో


పీర్జాదిగూడలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ రంగనాథ్

## వారం రోజుల్లో జాతీయ రహదారి పనులు ప్రారంభం

**▶▶ రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతా ▶▶ ఈ ప్రాంత ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా ▶▶ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్**





చేవెళ్ల, మేజర్ న్యూస్ (జన వరి8) ఃసంక్రాంతి పండుగ తర్వాత హైదరా బాద్- బీజాపూర్ జాతీయ రహదారి పనులు ప్రారం భమవు తాయని రాష్ట్ర రోడ్లు, భవ నాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్ల డించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంక ట్‌రెడ్డి స్వంత నిధులు రూ. 45 లక్షలతో నిర్మించిన నూ తన భవ నంకు ప్రారం భోత్సవం, రూ. 24కోట్లతో

మిగతా 2లో

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**-స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి**
**-త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**





వికారాబాద్ జిల్లా ప్రతినధి, మేజర్‌న్యూస్ (జనవరి 08)ః ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

మిగతా 3లో

## పీఅండ్‌టీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**కమిషనర్ శరత్‌చంద్రకు వినతి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని పీ అండ్ టీ కాలనీ సోషల్ వర్క్స్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ ఫిరాసత్ హస్సేన్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రను కోరారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యులతో కలిసి కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సయ్యద్ ఫిరాసత్ హుస్సేన్ మాట్లాడుతూ.. పీ అండ్ టీ కాలనీ బ్లాక్ ఏబీసీడీ స్పెషల్ బ్లాక్‌లలో స్వీపింగ్ పనులు జరగడం లేదన్నారు.రోడ్లు, లైన్లపై పారిశుద్ధ్యం లోపించడం వల్ల కాలనీలలో పూర్తిగా దుమ్ము వ్యాపించి కొన్ని నెలలు నుంచి ఈ సమస్య కాలనీలో నెలకొందన్నారు. స్వీపర్ల సంఖ్యను పెంచేందుకు అంగీకరించి జే సీబీ ద్వారా రోడ్డు పక్కన చెత్తను శుభ్రం చేయడం, పొదలు తొలగించడం తదితర పనులకు వెంటనే హాజరు కావాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. హిదాయ స్కూల్ ఎదురుగా తరచు డ్రైనేజీ పొంగిపొర్లుతున్నందున సంబంధిత ఇంజనీర్, సానిటేషన్ వింగ్‌కు హాజరై తక్షణమే స్పందించాలన్నారు. కార్పోరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీ సోషల్ వర్క్స్ అసోసియేషన్‌కు సానుకూలంగా స్పందించి సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో కమిషనర్ సానుకూలంగా స్పందించినందుకు అసోసియేషన్ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హఫీజ్ ఖాన్, కుతుబుద్దీన్, హమీద జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 08)ః ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభు త్వము గురు కులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యా ర్థులు ఆన్లైన్ లో దర ఖాస్తులు చేసు కోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలి పారు. 2025-26 విద్యా సంవ త్సరంలో వివిధ గురు కులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలి పారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసు కునేం దుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు

మిగతా 3లో

## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో మాసబ్ చెరువు, జీలావర్ ఖాన్ చెరువును

# పరిశీలించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జనవరి 08) : చెరువులు,కుంటలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హైడ్రా కమీషనర్ రంగనాథ్ అన్నారు.బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువు, ఇంజాపూర్ లోని జీలావర్ ఖాన్ చెరువు తదితర ప్రాంతాల్లో కమీషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులు, ఎఫ్ టి ఎల్ పరిధికి సంబంధించి రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి, స్థానికులనులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రంగనాథ్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో చెరువులు, ఎఫ్ టి ఎల్ జోన్ లను పరిశీలిస్తున్నామని తెలిపారు, చెరువులు, కుంటలు, ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మాసబ్ చెరువు పై పూర్తి అధ్యయనం చేసి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.చెరువులు, ఎఫ్ టి ఎల్ పరిధిలలో ఆక్రమణలు జరుగుతున్నాయని అనేక ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయన్నారు.ప్రభుత్వ భూ పరిరక్షణకు హైడ్రా పోలీస్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. చెరువులు, బఫర్ జోన్ లను గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు.

# వారం రోజుల్లో జాతీయ రహదారి పనులు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి...** ముడిమ్యాల వయా రావులపల్లి, మేడిపల్లి, పొద్దటూర్ వరకు పీఆర్ రోడ్డును అర్అండ్‌బీ రోడ్డుగా మారుస్తూ రెండు వరుసల నిర్మాణంకు స్పీకర్ ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ వీప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డిలతో కలిసి బుధవారం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..... హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారికి నిధులు మంజూరై టెండరైందని, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్‌జీటీలోని కేసును నిర్లక్ష్యం చేసిందన్నారు. అందుకే రోడ్డు విస్తరణ పనులు జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్‌జీటీలోని కేసును తొలిగేలా స్పీడర్ చేశామని, కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డితో ఇప్పుడే మాట్లాడా.. వారం పది రోజుల్లో ఎన్‌హెచ్–163 రోడ్డు పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయన్నారు. హైదరాబాద్–బీజాపూర్ రహదారిని మోడల్ రోడ్డుగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. అప్పా నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు అన్ని హంగులు, నాణ్యతతో నిర్మాణం కానుందన్నారు. వారం పదిరోజులకోకమారు రోడ్డు నిర్మాణం పనులపై సమీక్ష చేస్తానని స్పష్టం చేశారు. చేవెళ్ల నియోజకవర్గం హైదరాబాద్‌కు సమీపంగా ఉందని, పంచాయతీ, ఆర్‌అండ్‌బి రోడ్ల నిర్మాణం, విస్తరణ జరగాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రోడ్ల నిర్మాణాలు చేపడుతామన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, విఫ్ తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు అన్నింటిని మంజూరు చేస్తానని తెలిపారు. జిల్లాలోని పీఆర్, ఆర్‌అండ్‌బి రోడ్లకు రూ.1000కోట్లు కేటాయింపజేస్తానని స్పష్టం చేశారు. అదేవిధంగా కేసీఆర్ అసెంబ్లీకి ఎప్పుడు రావడం లేదని, పిల్లల(కేటీఆర్,హరీష్‌రావు) మాట్లాడిస్తూ.... అసెంబ్లీలో ఆందోళన చేస్తుంటే తాము ధీటుగా జవాబు ఇస్తున్నామన్నారు. చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి తనకు అత్యంత ఆత్మీయుడు, నిస్వార్థం, సేవాభావం గల రాజకీయ నేత, పెద్ద మనస్సుతో స్వంత నిధులు రూ.45లక్షలతో పీఏసీఎస్ నూతన భవనం నిర్మాణం చేయించడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వ నిధులనే కోతపెట్టే నేతలను చూశామని, కానీ స్వంత డబ్బులతో అభివృద్ధి పని చేయడం పట్ల డీవీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. రాజకీయంగా డీవీఆర్, సమత దంపతులు మరింత ఉన్నతికి ఎదుగుతారని ఆకాంక్షించారు.

### ఈనెల 26వ తేది నుంచి రైతు భరోసా

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

ఈనెల 26నుంచి రైతులకు పెంచిన రైతు భరోసా ప్రారంభం కానుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి జరిగిందని, బీఆర్‌ఎస్ హయంలో అంతా డొల్లతనమే, చేసింది గోరంతైతే చెప్పుకున్నది కొండతా అని ఎద్దేవా చేశారు. కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతుభరోసా ఇచ్చారని విమర్శించారు. రూ.10వేల కోట్లతో తాండూర్, వికారాబాద్, హైదరాబాద్ వయా శంకర్‌పల్లి, మోమిన్‌పేట్ తదితర రోడ్లను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించామని నితిన్ గడ్కారీని ఒప్పించి నిధులు తీసుకువస్తామని తెలిపారు.

### చేవెళ్లలోని పీఆర్ రోడ్లన్ని ఆర్‌అండ్‌బి పరిధిలోకి

**వీఫ్ పట్నం మహేందర్‌రెడ్డి**

చేవెళ్ల డివిజన్‌లోని అన్ని పీఆర్ రోడ్లను ఆర్‌అండ్‌బి పరిధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. షాబాద్ నుంచి కొమరబండ వయా మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

### సంక్షేమం, అభివృద్ధి సమపాలల్లో

**మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి**

సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి తెలిపారు. ఎన్‌హెచ్–163 పనులు ఇక వేగవంతం కానున్నాయన్నారు స్వతహాగా పీఏసీఎస్ భవనంను నిర్మించిన డీవీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఈకార్యక్రమంలో టీయూఎఫ్ఐడీసీ చైర్మెన్, పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, పొల్యూషన్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్‌సీ వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, అధికార ప్రతినిధి గౌరీ సతీష్, డీసీసీ మాజీ అధ్యక్షులు పి.వెంకటస్వామి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, మాజీ జడ్పీటీసీలు మాలతీకృష్ణారెడ్డి, కాలె శ్రీకాంత్, సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్లు పెంటయ్యగౌడ్, పీసరి సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ బి.రాములు, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మధుసూదన్‌గుప్తా, మాజీ మండల అధ్యక్షులు ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, ఆరుందతిసాయిరెడ్డి, వెంకటేశంగుప్తా, నర్సింలు, కేసారం శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, జహంగీర్, భీమయ్య, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాణెయ్య తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వాకం కలిసిన పెరుమళ్ళ సురేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 08) : క్రికెట్ టోర్న మెంట్ ప్రారం భోత్స వానికి మండల కేంద్రానికి వచ్చిన కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పెరుమళ్ళ సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యాశాఖ మంత్రిగా ఎన్నికై, మంత్రివర్గంలో చోటు దక్కాలని, క్యాబినెట్ హోదా పొందాలని ఆశిస్తూ ప్రజా పాలనలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి సొంతం మండలానికి అధిక నిధులు తీసుకొచ్చి మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని మహేష్ కోరారు.

## తాడిపై నుండి పడ్డి చికిత్స పొందుతూ గీతాకార్మికుడు మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 08): కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన కట్ట వెంకటయ్య (45) అనే గీతాకార్మికుడు ఈనెల 7న సాయంత్రం 4గంటల సమయంలో తన వ్యవసాయ పొలం వద్ద కల్లుగీతకు వెళ్ళి ప్రమాదవశాత్తు తాడిపైనుండి కిందపడి తీవ్ర గాయాలకు గురయ్యాడు.వెంటనే గమనించిన స్థానికులు కుటుంబీకులకు తెలుపడంతో వారు 108 అంబులెన్స్ ద్వారా హైద్రాబాద్ నిమ్స్ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో మృతిచెందినట్లు నీమ్స్ వైద్యులు ధృవీకరించారని కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు.ఈ మేరకు మృతుడి భార్య సునిత ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టం నిమిత్తం వెంకటయ్య మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సి.ఐ వివరించారు.

## మైనింగ్ లారీల రాకపోకలను నిలిపివేయాలని తహసీల్దార్‌కు వినతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 08): కడ్తాల్ మండలం వంపుగూడ, చల్లంపల్లి గ్రామాల మీదుగా నిత్యం వందకు పైగా నడుపుతున్న మైనింగ్ లారీలతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్పతినాయక్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, చల్లంపల్లి మాజీ సర్పంచ్ నరేందర్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ గ్రామాల మీదుగా మైనింగ్ లారీలను నిలుపుదల చేసి ఇబ్బందులు తొలగించాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ ముంతాజ్ బేగంకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్పతినాయక్, అశోక్, నరేందర్‌లు మాట్లాడుతూ నిత్యం వందకు పైగా లారీలు తమ గ్రామాల గుండా వెళ్తుండడంతో దుమ్ముదూళి ఇండ్లలోకి చేరి శ్వాస తీసుకోవడానికి సైతం ప్రజలు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు.అంతేగాకుండ అన్నం తినేసమయంలో లారీల రాకపోకల మూలంగా మట్టి కలుపుకొని తింటున్నట్లుగా మారుతున్నట్లు వారు వాపోయారు. అధికారులు స్పందించి సదరు మైనింగ్ లారీలను తమ గ్రామాల నుండి కాకుండా వేరే దారి నుండి వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని లక్పతినాయక్, అశోక్, నరేందర్‌లు తహసీల్ధార్‌కు విన్నపించారు. వినతిపత్రం అందజేసినవారిలో బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంబాలపల్లి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 08) : మండల కేంద్రానికి గురుకుల పాఠశాల భవనం మంజూరు చేయాలంటు ఏబివిపి మండల శాఖ ఆద్వర్యంలో బుదవారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు స్వంత భవనం లేక మండలానికి మంజూరైన మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను మహేశ్వరం మండలానికి తరలించి అక్కడ నిర్వహించడంతో మండలంలోని నిరుపేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, ప్రత్యేక చొరవతీసుకొని వచ్చే విద్యా సంవత్సరం వరకు మండల కేంద్రంలో భవనం నిర్మాణం కోరకు నిధులు మంజూరు చేయించాలని ఏబివిపి నాయకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కటుమల విజయకుమార్, ఇస్లావత్ వెంకటేష్ నాయక్, భరత్, అభి, నితీష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నిరసన ర్యాలీధర్నా



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 8) బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడిని నిరసిస్తూ బుధవారం ఆమనగల్లు, పట్టణంలో బిజెపి నాయకులు నిరసన ర్యాలీలు నిర్వహించి ధర్న రాస్తారోకోనిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెర లేపుతున్న భౌతిక దాడుల సంస్కృతిని బిజెపి మొదలుపెడితే దేశంలో ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఉండవని ఆ పార్టీ నాయకులు గుర్తించాలని హెచ్చరించారు కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య నాయకులు శ్రీకాంత్ సింగ్, నరసింహ.కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తిరుమల వెళ్లనున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్....

**- రెండు రోజుల పాటు స్పీకర్ అందుబాటులో ఉండరని తెలిపిన క్యాంపు కార్యాలయం ప్రతినిధులు**

వికారాబాద్,మేజర్ న్యూస్ (జనవరి 08): తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి(స్పీకర్), వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ నేడు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికై తిరుమల తిరుపతి వెళ్ళానున్నారు. తిరిగి రేపు (శుక్రవారంరోజున) సాయంత్రం హైదరాబాద్ కు చేరుకొనున్నారు. కావున రెండు రోజులపాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండరని గమనించాలని క్యాంపు కార్యాలయం ప్రతినిధులు ప్రకటనలో కోరారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...**

స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజభవన్‌లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు.

మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్‌లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ జెన్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. వీడియో కాన్ఫరెన్సులో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డిఆర్‌డిఎ శ్రీనివాస్, ఎస్సి ఎలక్ట్రిసిటీ లీలావతి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరము టేలి కాన్ఫరెన్సు ద్వార జిల్లా లోని మండల తహసిల్దార్లకు అటవీ మరియు ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

# మారకద్రవ్యాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి...

- **డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే పోలీస్ కర్తవ్యం**
- **మల్కాజిగిరి డివిజన్ ఏసీపీ ఎస్ చక్రపాణి**
- **మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి**






**మేడిపల్లి మేజర్ న్యూస్ జనవరి 08:** మారకద్రవ్యాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి డివిజన్ ఏసీపీ ఎస్ చక్రపాణి అన్నారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమీషనరేట్,మేడిపల్లి పోలీసుల ఆధ్వర్య ంలో బుధవారం నీల్ గోట్ ఇంజనీరింగ్ కాలేజ్ నిర్వహించిన అవగాహ ణా కార్యక్రమానికానికి మల్కాజిగిరి డివిజన్ ఏసీపీ ఎస్ చక్రపాణి హాజరై విద్యార్థుల కు మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలపై అవగాహణ కల్పించారు. అనంతరం ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ.. విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ మత్తుపానీయాలు, మత్తు పదార్థాలకు బానిసలైతే తమను నమ్ముకున్న తల్లిదండ్రులు, తమకుటుంభ భవిష్యత్తును కూడా నాశనం చేసిన వారు అవుతారని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాలు సేవిచడం వల్ల తనతో పాటుగా ఇతరులను కూడా ప్రభావితం చేస్తుందని హెచ్చరించారు. విద్యాసంస్థల నిర్వాహకులు తమ విద్యార్థుల కార్యకలాపాలపై కన్నేసి ఉంచాలని, ఈ దురాలవాట్లను నియంత్రించడంలో గురువుల పాత్ర చాలా కీలకమని అన్నారు. తమపిల్లల ప్రవర్తనా తీరు తెన్నులను గమనించడంలో తల్లిదండ్రుల పై కూడా అత్యంత భాద్యత ఉందన్నారు. సరదాగా మొదలైన వ్యసనాలు, మద్యం, ఆన్లైన్ జూదం, గంజాయి, డ్రగ్స్‌కి బానిసలౌతున్నారని. ఆందోళన వ్యక్తం చేశారు. చదువులపై కాకుండా చెడు వ్యసనాలపై దృష్టిపెడితే దేశ ద్రోహులుగా, సమాజంలో చెడ్డవారిగా ముద్రపడి తమ కుటుంబాలనే వదించే స్థాయికి చేరతాయని హెచ్చరించారు. బావిభారతపౌరులపైనే దేశ భవిత ఆదారపడివుందని, ఆరోగ్యకరమైన అలువాట్లతో సమాజంలో గుర్తింపు తెచ్చుకుని, ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజి వినియోగించుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను చైతన్య పరిచారు. మారకద్రవ్యాల నివారణకోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఉక్కుపాదం మోపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ ఏసీపీ రమేష్ మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి రాచకొండ షీటీం ఏఎస్ఐ పద్మ కళాశాల ప్రిన్సిపల్ శ్యాంసుందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌పై హైడ్రా ఫోకస్....



**హైడ్రా కమిషనర్‌కి వివరిస్తున్న బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్**

**మొదటిపేజీ తరువాయి...**

బుధవారం నాడు హైడ్రా కమీషనర్ ఎవీ రంగనాథ్ కార్పొరేషన్ల పరిధిలోని చింతల చెరువును సందర్శించారు. అనంతరం కబ్జా వివరాలను మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిషనర్ రంగనాథ్‌కు వివరించారు. అదే విధంగా పీర్జాదిగూడ వెస్ట్ కమల నగర్ కాలనీలో రోడ్డు కబ్జా చేసి మండపం నిర్మించారని సహజ యోగ ధ్యానం గౌరీ కృష్ణ ఫిర్యాదు మేరకు అక్కడికి వచ్చిన కమిషనర్ దీనికి స్పందించి త్వరలోనే ఫిర్యాదులపై సంయుక్త విచారణ జరిపించి వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్, కొత్త విక్రం గౌడ్, మేకల యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు

**మొదటిపేజీ తరువాయి...** . పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## జిల్లాలో మహిళలు, బాలికలను వేధిస్తే

# కఠిన చర్యలు తప్పవు...

- **జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి**
- **అత్యాచారం కేసులో నిందితునికి జీవిత ఖైదు పడే విధంగా పని చేసిన అధికారులను సన్మానించిన జిల్లా ఎస్పీ**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08): జిల్లాలో మహిళలు, బాలికల జోలికి ఎవరు వెళ్లిన వదిలే ప్రసక్తి లేదని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి హెచ్చరించారు.టీవల దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 118/2022. U/s 376,506 IPC & 5 r/w 6 of POCSO Act క్రింద నమోదు అయినా కేసులో నిందితుడు దాసరి గోవింద్ జీవిత ఖైదు పడే విధంగా పని చేసిన అడిషనల్ పీపీ మెరాజ్ ఫిర్దౌస్, దౌల్తాబాద్ ఎస్సై రవి గౌడ్, భరోసా ఇంచార్జ్ ఎం.శైలజా, 4) సిడిఓ సురేష్ గౌడ్, ఐఏ డీజే కోర్ట్ లైజన్ ఆఫీసర్ నిరంజన్ గౌడ్,బాధితురాలి **బ్రీఫింగ్ అధికారి:** ఏ. కీర్తిలను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క అధికారి కలసి పని చేయడం వలనే నేరస్తునికి శిక్ష పడటం జరిగిందన్నారు.ఈ కేసులో పని చేసిన ప్రతి ఒక్క అధికారికి పెరుపేరున అభినందనలు తెలిపారు.ఇక ముందు కూడా అధికారులు ఇదే విధంగా సమన్వయంతో కలసి పని చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో మహిళలు, బాలికల జోలికి వెళితే వధిలి పెట్టే ప్రసక్తే లేదని, అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

**83 లక్షల అభివృద్ధి పనులకు భూమి పూజ** **ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 08)మునిసిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీలోని ఆమనగల్లు పట్టణంలో 83 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు ఆయన మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్ వైస్ చైర్మన్ దుర్గయ్య లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రాధాన్యత క్రమంలో సిసి రోడ్లు భూగర్భ డ్రైనేజీలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు చేసేందుకు అన్ని పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు అభివృద్ధి పనులను సకాలంలో నాణ్యతగా పూర్తి చేయాలని అందుకు అధికారులు ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆయన అన్నారు ఆమనగల్లు మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన చెప్పారు.

కల్వకుర్తి నియోజకవర్గం లోని పట్టణాలు, పల్లెలు, తాండాలలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ విరివిగా నిధులు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజా ప్రభుత్వంకచ్చితంగా అమలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన నిరుపేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు యాదమ్మ శ్రీశైలం యాదవ్, కమటంరాధమ్మ వెంకటయ్య, జ్యోతి నరసింహ, చెన్నకేశవులు, కృష్ణ నాయక్, సుజాత రాములు, దుడ్డు కృష్ణ యాదవ్, లక్ష్మణ్, ఝాన్సీ శేఖర్, విక్రం రెడ్డి, విజయకృష్ణ, మార్కెట్ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, మిట్టపల్లి అంజయ్య, పాండురంగయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ యాట నరసింహ, హనుమా నాయక్ .ధనుంజయ. వస్పుల మానయ్య, జగన్ .విజయ్ ఖలీల్ .బాబా .గాజుల శ్రీను శ్రీనివాస్ రెడ్డి, అప్పం శ్రీను ఖాదర్ ఖాద్రి .వెంకట్ రెడ్డి సురేష్ .హలీం .నాజర్. సురేష్ నాయక్ ఫరీద్ .సలీం మునిసిపల్ కమిషనర్ వసంత, సిఐ ప్రమోద్ కుమార్ ఎస్సై వెంకట్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో మణికొండ మొదటి వరసలో ఉంది : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్







మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 08)ః అభివృద్ధిలో మణికొండ మొదటి వరసలో ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఆద్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేతుల మీదుగా వివిధ వార్డులలో మొత్తం 506.50లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేశారు. దీనిలో భాగంగా 7వ వార్డులో స్పెక్ట్రమ్ విల్లా దగ్గర 50లక్షలతో బాక్స్ కల్వర్టు నిర్మాణం శంకుస్థాపన, వెంకటేశ్వర కాలనీలో అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం, 9వ వార్డులో అల్కాపూర్ టౌన్‌షిప్ యందు పార్కు-1 అభివృద్ధి పనులకు రూ. 104లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన, 6వ వార్డులో 2023-24 సాధరణ నిధుల నుండి హెచ్‌ఆర్‌సికి అలిజాపూర్‌లో సెంట్రల్ లైటింగ్స్ ప్రారంభం, 12వ వార్డులో బిఆర్‌సి బిరప్పదేవాలయం నుండి లాంకో హిల్స్ సర్కిల్ వరకు ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్‌తో పాటు వివిధ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లోని సమస్యలులేని మున్సిపల్ గా మార్చుడంలో ముందుండి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, డిప్యూటి ఈఈ సాయి శివ, ఎఈఈ సంజయ్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువత అభివృద్ధి వైపు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 08) : యువత దేశ రాష్ట్ర అభివృద్ధికై తమ నైపుణ్యాన్ని కనబర్చాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుదవారం మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన తలకొండపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ సీజన్3 టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ యువకులు క్రిడలలో పోల్గోంటు ఆటలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యవికాసంగా పొందుతారని తెలిపారు. అదేవిధంగా యుక్త వయసులో ఉన్నటువంటి యువకులు అభివృద్ధి వైపు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, దురు వ్యసనాలకు, మారకద్రవ్యాలకు, గంజాయి, ధూమపానము, మధ్యపానమువంటి వాటికి బానిసలు కాకూడదన్నారు. క్రీడలలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి గ్రామీణ ప్రాంతాల నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు తమ ప్రతిభను కనపరచాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బ్యాట్‌తో బంతిని కోట్టి యువతను ఆకర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, పీసీసీ సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మెన్ గూడూరి భాస్కర్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ , తాలూకా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నరేష్, మండల సీనియర్ నాయకులు డేవిడ్, రెణురెడ్డి, మాజీ ఎంపిటిసి రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు,తదితరులు పాల్గోన్నారు.



# భూనిర్వాసితులకు పరిహారం, ఇండ్ల స్థలాలు

★కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్

★ఫోర్త్ సీటీ అభివృద్ధిలో విపక్షాలు భాగస్వామ్యం కావాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 08): గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు భూములు అందించిన రైతులకు పరిహారం, ఇండ్లస్థలాలు అందించేంద కు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్ అన్నారు.బుధవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఫోర్త్ సీటికి రోడ్డులు భూములు అందించిన లేమూర్ రైతులతో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు చర్చించారు.సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ... రోడ్డులో పూర్తిగా కోల్పోయిన రైతులకు న్యాయం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి సుముఖంగా ఉన్నారని అన్నారు. ఫోర్త్ సీటీ అభివృద్ధిలతో విపక్షాలు సూచలనలు,సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంతంలో అంర్జాతీయ సంస్థలు వస్తే యువతకు, చదువకుకున్న విద్యార్థులకు ఇతర దేశాలకు వెళ్లకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు అభిస్తాయని కేఎల్ఆర్ స్పష్టం చే శారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాయకులు కృష్ణ నాయక్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సరికొండ జగన్, విష్ణువర్ధన్‌రెడ్డి,వినోద్ చారీ, మండల యూత్ అధ్యక్షులుఎస్. వెంకటేష్ గౌడ్,జగదీష్, మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**పోలీసులకు కాంగ్రెస్ మహిళా విభాగం ఫిర్యాదు**



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని టార్గెట్ చేస్తూ ఇష్టం వచ్చినట్లు తప్పుడు రాతలు రాసిన వ్యక్తులపై, వారిని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ మహిళా విభాగం డివిజన్ కార్యదర్శి నాగమణి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులతో పాటు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి వెనకుండి ఈ తతంగం నడిపించారని, సాంకేతిక ఆధారాలు సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ సీఐ విజయ్ కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు అన్ని సౌకర్యాలు : కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 08):కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిఅన్నారు.బుధవారం మామిడి పల్లికి చెందిన పలువురు నిరుపేదలు కాంగ్రెస్ నాయకుడు లాల్ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి సమస్యలను ఫిర్యాదుచేశారు. స్పందించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు, త్వరలో వితంతు పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డు ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం,జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాల్ విజయ్ గౌడ్,మంకాల భాస్కర్,కళ్లెం నరేష్ గౌడ్,కుమ్మరి చెన్నయ్య, తో పాటు మామిడి పల్లి వాసులు పాల్గొన్నారు.

# వాస్తవాలకు నిలువుటద్దం "సూర్య" దినపత్రిక...

● నిఖార్సైన వార్తలతో ప్రజల గుండెల్లో నిలిచిన పత్రిక సూర్య ● టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ● 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు





మేడిపల్లి,మేజర్ న్యూస్ (జనవరి 08):వాస్తవాలకు నిలువుటద్దం సూర్య దినపత్రికని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం బోడుప్పల్ ఆయన నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి సూర్య దినపత్రిక 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.... నిఖార్సైన వార్తలతో బడుగు, బలహీన వర్గాల పక్షాన 19 వసంతాలుగా పోరాడుతున్న ఏకైక పత్రిక సూర్య దినపత్రిక అని అన్నారు. పత్రిక ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పని చేస్తూ సమాజ హితం కోసం పనిచేస్తున్న పత్రిక అని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా అదే తరహాలో పనిచేసి ప్రజా పక్షనా ప్రశ్నించే గొంతుకగానే ఉండాలని ఆకాక్షించారు.సమాజన్ని మేల్కొలిపే వార్తలను అందిస్తున్న యాజమాన్యనానికి, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, నాయకులు శంకర్ గౌడ్, రంగారెడ్డి,ఇంద్రా రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రతినిధి పన్నాల బాల్ రెడ్డి, మేడిపల్లి మండల ప్రతినిధి దబ్బేటి నర్సయ్య గౌడ్, కీసర ప్రతినిధి గణేష్, శామీర్ పేట్ ప్రతినిధి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులతో పాటు క్రీడాల్లో రానించడానికి మరింత ముందుకు రావాలి

● అట్ట హాసంగా ప్రారంభమైన సెగ్మెంట్ స్థాయి ఎమ్మెల్యే బిఎంఆర్ కప్.. 2025 ● క్రీడాలను ప్రోత్సహిస్తా... ● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 08)ః విద్యార్థులు చదువులతో పాటు క్రీడాల్లో మరింత రాణించడానికి ముందుకు రావాలి అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు గాను క్రీడాకారులకు తాను అండగా ఉంటానని ఆయన చెప్పారు. తాండూరు పట్టణ సమీపంలోని గౌతమి మాడల్ స్కూల్‌లొ బుధవారం నాడు అట్టహాసంగా ప్రారంభమైన నియోజకవర్గం స్థాయి ఎమ్మెల్యే బిఎంఆర్ కప్.. 2025టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల ప్రతిభను గుర్తించాలనే ముఖ్య ఉద్దేశంతోనే నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను ఒకే వేదిక పై తీసుకొచ్చి ఈ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లొ నియోజకవర్గం పరిధిలోని యాభై పాఠశాల నుండి 191టీమ్ లల్లో 2100మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉన్నదని అన్నారు తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత గ్రామాల్లో పర్యటించినప్పుడు చాలా మంది విద్యార్థులు క్రీడాల్లో విశేషమైన ప్రతిభ కనబరాచిన నైపుణ్యం ఉన్న వారికి సరైన ప్రోత్సహం లేదు అని చాలా సందర్భల్లో గమనించినట్లు పేర్కొన్నారు అందుకు గాను ఈ టోర్నమెంట్‌కు శ్రీకారం



క్రీడాలను ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే

చుట్టినట్లు చెప్పారు. మన సంప్రదాయక్రీడాలైన కబడ్డీ, ఖోకో, వాలీబాల్, త్రోబాల్ కు మొదటి ప్రదాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ టోర్నమెంట్ ద్వారా ఆటలు ఆడడం మాత్రమే కాదు అని విద్యార్థుల్లో కొత్త పరిచయాలు ఏర్పడి, స్నేహ భావం పెరుగుతుంది అని అన్నారు.ఆటల్లో గెలుపు ఓటమి అనేది సర్వ సాధారనం అని లక్ష్య సాధన చేసే ప్రయత్నం ముఖ్యం అని అన్నారు. తాను క్రీడాకారులకు ఎప్పుడు అండగా ఉంటా అని అన్నారు వివిధ పాఠశాలల నుండి వచ్చిన వారిని పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీలను ప్రారంభం చేశారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వన చేశారు. ఈ కార్యక్రమంలొ తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, చెర్మన్ స్వప్న, డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్, సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి, బషీరాబాద్, కోట్ పల్లీ, చెర్మన్స్ మాధవ రెడ్డి, అంజయ్య, నేతలు మైపాల్ రెడ్డి, లొంకా నర్సిములు, పలువురు కౌన్సిలర్స్‌తో పాటు విద్యా శాఖ అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి కృషి

● మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ● వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం మొదటి సమావేశం ● మార్కెట్‌లో అభివృద్ధి పనులకు రూ.93లక్షల ప్రతిపాదన

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08)ః
కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనే యులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా నూతన పాలకవర్గ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో జరగాల్సిన అభివృద్ధి పనులు మార్కెట్ యార్డ్ లో 20 షాపింగ్ మాల్స్, మార్కెట్ కార్యాలయ భవనం,



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

సౌచాలయాలు, వివిధ అభివృద్ధి పనుల గురించి 93లక్షల ప్రతిపాదనను ఆమోదించి పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, మార్కెట్ కార్యదర్శి విజయ్ కిషోర్, వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు శివరాజ్, భరత్ కుమార్ రెడ్డి, తమ్మలి రాంచంద్రయ్య, రామచంద్రనాయక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలంటూ

# తహసిల్దార్‌కు బిజెపి నేతల వినతి



తహసిల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న బిజెపి శ్రేణులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08)ః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలంటూ కుల్కచర్ల మండల ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చలివేంద్రం మహేష్ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ మురళీధర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టెలికాం అడ్వైజరి మెంబర్ ఘనపురం వెంకటయ్య గౌడ్, దిశ కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహన్ మాట్లాడుతూ... అమలు కానీ హామీలు ఇచ్చి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం ఓ బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. బీసీ సంక్షేమం కోసం పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్ర లింగం, కమ్మరి మోనాచారి, సురేందర్ గౌడ్, శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ వెంకటేష్, గిరిజన మండల మోర్చా మండల అధ్యక్షుడు మహేష్ కుమార్, బిజెపి నాయకులు పోమల నరేష్, బాయికాడి వెంకటేష్, పుట్టపాడు మల్లేష్, సాయిలు, పోమాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికను పరిశీలించిన ఏఈ యశ్వంత్

● అసంపూర్తిగా ఉందని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన మాజీ వార్డ్ సభ్యులు సిద్దార్థ, గ్రామస్తులు ● త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే ● ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన సిద్ధార్థ మదనే



బషీరాబాద్,మేజర్ న్యూస్ (జనవరి 08)ః బషీరాబాద్ మండల కేంద్రానికి సంబందించిన స్మశాన వాటిక అసంపూర్తిగా ఉన్నందుకు స్థానిక నాయకులు సిద్ధార్థ్ మదినే, తదితర నాయకులు తాండూరు శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెల్లాగా వెంటనే స్పందించిన సంబంధిత శాఖ అధికారులకు, బషీరాబాద్ ఎంపీడీఓతో మాట్లాడి అక్కడి వెళ్లి పరిశీలించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. దీంతో బుధవారం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ యస్వంత్ అసంపూర్తిగా ఉన్న శ్మశానవాటిక ను పరిశీలించిపై అధికా రులకు నివేదిక సమర్పించి వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులో తెస్తామని తెలిపారు. దీంతో మాజీ వార్డు సభ్యులు సిద్ధార్థ మదినే శాసనసభ్యులు మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ః
రేపు విద్యుత్ అంతరాయం

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



క ుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08)ః కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన బిలకంటి పద్మమ్మ అనారోగ్యంతో మరణించడంతో బుధవారం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల పార్టీ అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, చౌడపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కేబి రాజు, మాలే కృష్ణయ్య గౌడ్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాశం నవీన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాకొండ దామోదర్ రెడ్డి, బాల్ రెడ్డి, రాములు, మందిపాల్ వెంకట్, జుబేర్, గుండుమల్ల నర్సిములు, కంగారి ఆంజనేయులు, పాల్గొన్నారు.

# రైతులకిచ్చిన హామిల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

▶▶ రైతుభరోసా ద్వారా ఎకరాకు ఇస్తామన్న రూ.15వేలను 12వేలకే పరిమితం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ ▶▶ కొత్త రేషన్‌కార్డులు లేక లక్ష రూపాయల లోపు రుణమున్నా రైతులకు సైతం అందని రుణమాఫీ ▶▶ ఫసల్‌భీమా యోజన పథకాన్ని కనీసం వచ్చే వానాకాలం సీజన్ నుండైనా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందో లేదో రైతులకు క్లారిటినివ్వాలి : బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామిల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులందరికి 2లక్షల రూపాయల లోపు పంట రుణాలన్ని మాఫీ చేస్తామని, రైతుభరోసా పథకం ద్వారా ఎకరాకు ప్రతియేటా 15వేల రూపాయల పంటల పెట్టుబడి సాయం అందిస్తామని రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన యేడాది పాలనలో వానాకాలం, యాసంగి సీజన్‌లు ముగుస్తున్నా నేటికి రైతు భరోసా పథకంను అమలుచేయలేదని,2లక్షల రూపాయల లోపు పంటరుణాలను మాఫీ చేస్తామన్న హామి పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లిలో బుధవారం కాసుల వెంకటేష్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో పాటు యేడాది పాలన పూర్తిచేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఒక్క కొత్త రేషన్‌కార్డు జారీచేయబడలేదన్నారు. దీంతో రుణమాఫీకి అర్హత కలిగిన అనేకమంది రైతులు తమపేరిట భూమి ఉండి వారి లక్ష రూపాయల లోపు పంట రుణాలు సైతం రేషన్‌కార్డులు లేనికారణంగా రుణమాఫీ జరుగలేదని, అదేవిధంగా 4వ విడత ప్రకటించిన రైతురుణమాఫీ నిధులు నేటికి బ్యాంకుల్లో జమకాక రైతులు అందోళనకు గురవుతున్నట్లు కాసుల చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులందరికి ఎకరాకు 15వేల రూపాయలు రైతుభరోసా ద్వారా ఇస్తామని గొప్పలు చెప్పి నేడు 12వేల రూపాయలకే పరిమితం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా ఎకరా, రెండెకరాల భూములున్న చిన్న, సన్నకారు రైతులు తమకున్న భూమిలో కొంతభాగం పశుసంపద మేతకు వదిలి కుటుంబపోశణకు మరికొంత భూమి సాగుచేసుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వం శాటిలైట్ సర్వే ద్వారా సాగుభూములు గుర్తించి రైతుభరోసా ఇస్తామనడంతో పేద రైతులు అయోమయానికి గురవుతున్నారని కాసుల వెంకటేష్ వివరించారు. అంతుగాకుండ రైతులు సాగుచేసిన పంటలు అతివృష్టి, అనావృష్టిలతో పాటు చీడపీడల మూలంగా నష్టపోయిన సందర్భాల్లో అన్నదాతలను ఆదుకునేందుకు ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలుచేస్తుండగా తెలంగాణలో గడిచిన 11యేండ్ల కాలంగా ఈ పథకాన్ని బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలుచేయకపోవడం శోఛణీయమని ఆయన పేర్కొన్నారు. వచ్చే వానాకాలం పంటల సాగు నుండైనా ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలుచేస్తుందా లేదా అన్నది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చి, ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామిల మేరకు 2లక్షల రూపాయల లోపు పంట రుణాలు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయడంతో పాటు ఎకరాకు రైతుభరోసా ద్వారా ఇస్తామన్న 15వేల పంటల పెట్టుబడి సాయం అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కాసుల వెంకటేష్ కోరారు. బిజెపి కార్యాలయాలపై కాంగ్రెస్ దాడులను ఈ సందర్భంగా ఆయన ఖండించారు.

## మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జనవరి 08) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తండ్రి మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్ రెడ్డి యాదిరెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి తమ కుటుంబ సమేతంగా తొర్రూరు గ్రామంలోని స్మృతి ఘాట్‌ను సందర్శించి మల్ రెడ్డి బాల్ రెడ్డికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. పారిశుద్ధ్య కార్మికుల అంకితభావంతోనే గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని అన్నారు. కార్మికుల శ్రమ వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని తెలిపారు.గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల కృషి కీలకమని అన్నారు. ప్రజలు మరింత ఆరోగ్యంగా జీవించేందుకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు,మున్సిపాలిటీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త సంవత్సరం అంతా మంచే జరుగుతుంది : మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : నూతన సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కోరారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన అఖిల భారత యాదవ మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సోదరులతో పాటు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సవర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదవుల రాజకీయ, ఆర్థిక చైతన్యం కోసం అందరు ఐక్యమత్యంగా ఉండాలని, యాదవ జాతి శ్రేయస్సు కోసం సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ సింగిల్‌విండో ఛైర్మన్ బక్కన్న యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ యాదవ్, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు నక్క బాల్‌రాజ్ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, గడ్డం రాజ్యలక్ష్మి యాదవ్, మన్నె నారాయణ యాదవ్, ఎల్గనమోని శ్రీనివాస్ యాదవ్, చీపిరి రవి యాదవ్, తుమ్మల జగన్ యాదవ్, దన్నాడ వెంకటేష్ యాదవ్, బాలయ్య యాదవ్, ప్రవీణ్ యాదవ్, మురళీ యాధవ్, శరత్ యాదవ్, రమేష్ యాదవ్, సాయి యాదవ్, బాలు యాదవ్, రాములు యాదవ్, శేఖర్ యాదవ్, నర్సింలు యాదవ్, భూపాల్ యాదవ్, సంతోష్ యాదవ్, కమలేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్, నర్సింహ్మా యాదవ్, శివ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ మీరు ఆదర్శనీయం..!

▶▶ ఐక్యంగా ఉంటే సాదించలేనిదంటూ ఉండదు
▶▶ చించోడ్ గ్రామస్థులతో పట్టణ సిఐ విజయ్‌కుమార్





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : గ్రామంలో ప్రశాంత వాతావరణ కోసం మీరు తీసుకున్న నిర్ణయం అద్భుతం...ప్రతి గ్రామంలో ప్రజలంతా ఏకమై మంచి కార్యక్రమాలకు నాంది పలికితే నవ సమాజం ఆవిష్కృతమవుతుందని పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆ గ్రామస్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని చించోడ్ గ్రామంలో స్వచ్ఛందంగా గ్రామస్థులంతా ఏకమై మద్యపాన నిషేధంతో పాటు పేకాట, ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీని అడ్డుకునేందుకు కొన్ని కట్టుబాట్లు రూపొందించుకొని గ్రామ పంచాయతీలో తీర్మాణం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ విజయ్ కుమార్ బుధవారం ఎస్ఐ బల్‌రాం నాయక్‌తో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ మీ గ్రామం తీసుకున్న నిర్ణయం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. యువత చెడు మార్గం పట్టకుండా మద్యానికి బానిస కాకుండా ఉండడానికి క్షేత్ర స్థాయిలో గ్రామాలలో ఇలాంటి కట్టుబాట్లు ఉండి తీరాలన్నారు. గ్రామస్థుల తీర్మాణానాలకు వ్యతిరేఖంగా ప్రవర్తించిన వారి సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అప్పుడే గ్రామంలో ఎక్కడ, ఎప్పుడు ఏం జరుగుతుందో పూర్తి సమాచారం తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు ముందుకు రావాలని పిలుపునివ్వడంతో వెంటనే స్పందించిన గ్రామస్థులు రూ.75 వేల విరాళాలను సమీకరించారు. గ్రామస్థులలోని చైతన్యాన్ని చూసి పట్టణ సీఐ విజయ్ కుమార్ వారిని అభినందించారు. ప్రతీది ప్రభుత్వమే చేయాలంటే కాదని, సమాజంలో మన బాధ్యతగా మనం నడుచుకున్నప్పుడు అన్నింటిలో ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పట్టణ సీఐ విజయ్ కుమార్‌తో పాటు ఎస్ఐ బలరాం నాయక్‌ను సన్మానించారు.

## బిజెపి పార్టీ కార్యాలయం పై దాడికి నిరసనగా మండల కేంద్రంలో ఆందోళన



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 08) : హైదరాబాద్ రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి, నిరసనగా తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బిజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ అధికార గర్వంతో రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై రాళ్లతో, కట్టెలతో దాడి చేసి బీజేపీ కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ పార్టీ కార్యాలయం పై దాడి చేయడం శాంతి, భద్రతలను ఖూని చేయడమే అని దాడి చేసిన కాంగ్రెస్ నాయకలను చట్టపరంగా శిక్షించాలని అనిల్ డిమాండ్ చేశారు. అనంతరం నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో శానామోని పాండు, బక్కి కుమార్, నీలకంత పాండు, దుగ్గపురం తిరుపతయ్య, పెరుమాళ్ళ రాజు, గెల్వలయ్య, దుగ్గపురం కుమార్, బండి యాదయ్య, పుట్ట లక్ష్మయ్య, తుమ్మ శ్రీను, రమేష్, బొల్లా బాలయ్య, నూకం మహేష్, వెంకటేష్ నాయక్, సుధాకర్, గిరి, కృష్ణయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

● స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08): రాష్ట్రంలో మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు: స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక సిద్ధం. ప్రతి జిల్లాలో 150 ఎకరాల భూమి గుర్తించి ప్రాజెక్టులు ప్రారంభించేందుకు సూచనలు. టెండర్ల ప్రక్రియను త్వరలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. మహిళా ఆర్థిక సాధికారత: మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాల కల్పన. స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యాపార అవకాశాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ప్రగతి: గిరిజనుల భూముల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటల సాగుకు మెరుగైన అవకాశాలు. హైదరాబాద్ ప్రాంతం: మహానగరాల్లో భవనాల పైభాగం లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పునరాలోచన.పథకం: రైతులకు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం. టీజీ ఆర్ఈడిసిఎల్ పోర్టల్ ద్వారా దరఖాస్తుల ప్రక్రియ. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండీ డి. కృష్ణ భాస్కర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

● విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో కుంటుపడుతున్న విద్యాభివృద్ధి ● లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్



విలేకరులతో మాట్లాడుతున్న లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్

కొడంగల్, జనవరి 8 (మేజర్ న్యూస్): విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండలంలోని మారుమూల తండాలు, గ్రామాల్లోని ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయానికి హాజరు కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో విద్యాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా.. స్పందించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్, రాజునాయక్, కేశవులు, అనిల్ తదితరులు ఉన్నారు.

# రైతులే దేశానికి వెన్నెముక : ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 08): మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రైతులే దేశానికి వెన్నెముక అని పేర్కొన్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నాబార్డ్ నిధులతో రూ.94 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సొసైటీ కార్యాలయం, గోదాము, షట్టర్లను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ సహకార సంఘాలను ప్రోత్సహించి రైతులకు అందుబాటులో సేవలు అందిస్తున్నదని, సొసైటీలు రైతుల ఆస్తులుగా మారాయని వివరించారు. రైతులు సొసైటీ ద్వారా ఇల్లు కట్టుకోవడం, భూములు కొనుగోలు చేయడం, పిల్లల చదువుల కోసం సబ్సిడీ సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, శామీర్‌పేట సహకార సంఘ అభివృద్ధికి ఎమ్మెల్యే మల్లారెడ్డి అందించిన సహకారం అభినందనీయమని, ఐదేళ్ల కృషితో కొత్త భవనాలను నిర్మించడం ద్వారా తన జీవితంలో తృప్తి పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి, మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ వంగా పెంటరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, డైరెక్టర్లు భూమ్ రెడ్డి ప్రతాప్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, బాబ్ సింగ్, లక్ష్మీ నర్సింలు గౌడ్, జిలకర విష్ణు, సుదర్శన్ చంద్రకళ, మాజీ సర్పంచులు జాం రవి, ఆంజనేయులు, మురళీ గౌడ్, వంగా లక్ష్మా రెడ్డి, మంద స్వామి, బీఆర్ఎస్ లక్ష్మాపూర్ గ్రామ అధ్యక్షులు గౌటే గోపాల్, గౌటె నరసింహులు, బండి జగన్నాథం, రామిడి శశిధర్ రెడ్డి, కీసరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం




కొడంగల్, జనవరి 8 (మేజర్ న్యూస్): రక్తదానం ప్రాణదానంతో సమానమని తాండూర్ ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంకు వైద్యులు మల్లికార్జున్ అన్నారు. బుధవారం స్థానిక వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో నిర్వాహకుడు భీమరాజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో దాతలు ఇచ్చే రక్తం ప్రాణాలను కాపాడుతుందన్నారు.

# జిల్లా అభివృద్ధికి దిశా కమిటీ సూచనలు

● పథకాల సమర్థవంతమైన అమలుతో పేదలకు చేయూత: ఈటల రాజేందర్ ● ప్రజల సత్ఫలితాల కోసం సమిష్టి కృషి అవసరం : దిశా సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమర్థ అమలుతో బలహీన వర్గాలకు చేయూతనందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దిశ కమిటీ చైర్మన్, ఎంపీ ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి మేడ్చల్ ఎంఎల్ఏ మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎంఎల్ఏ బండారు లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎంఎల్ఏ వివేకానంద, శేరిలింగంపల్లి ఎంఎల్ఏ అరికెపూడి గాంధీ, జిల్లా కలెక్టరు గౌతం పోట్రూ, డీఆర్డీఏ పీడీ సాంబశివరావు తదితర అధికారులు హాజరయ్యారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఈటెల

సమావేశంలో పలు ముఖ్యాంశాలపై చర్చ: జాబ్ కార్డులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 18,014 జాబ్ కార్డులు పంపిణీ చేసి, 19,378 మందికి రూ. 144.62 లక్షల వేతనాలు అందించినట్లు అధికారులు వివరించారు. ఆర్థిక సహాయం: దీన్ దయాల్ అంత్యోదయ యోజన కింద 50 ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రూ. 3.69 కోట్ల రుణాలు. స్వచ్ఛ భారత్: 61 గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగం పై అవగాహన కార్యక్రమాలు. విద్యా పథకాలు: సమగ్ర శిక్షా అభియాన్ కింద 85,998 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, యూనిఫార్మ్‌లు. పెన్షన్లు: జాతీయ సామాజిక సహాయ పథకం కింద 14,630 మందికి రూ. 40.35 లక్షల పెన్షన్లు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద 86 సూక్ష్మ పరిశ్రమలకు రూ. 475.14 లక్షల రుణాలు, జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ ద్వారా 3,305 మందికి ఉపాధి. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర పథకాల మధ్య వ్యత్యాసం లేకుండా ప్రజలకు సత్ఫలితాలు అందేలా చూడాలని, సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి దిశ కమిటీ సమావేశానికి జీహెచ్ఎంసీ అధికారులను కూడా భాగస్వామ్యులుగా చేర్చాలని చెప్పారు. ప్రతి పేదవారికి పథకాల ద్వారా పూర్తి స్థాయిలో లబ్ధి కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సమిష్టి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తాండూరు విద్యుత్ శాఖ డీఈ భాను ప్రసాద్



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08): ఈనెల 10వ తేదీ న (రేపు)పలు సబ్ స్టేషన్ల కింద విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తాండూరు విద్యుత్ శాఖ డీఈ భాను ప్రసాద్ పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గ పరిధిలోని కొడంగల్–చించొళి వరకు నేషనల్ హైవే వెడల్పు పనులు జరుగుతున్నందున 33కేవీ విద్యుత్ లైన్ విద్యుత్ స్తంభాలు పక్కకు జరుపుతున్నట్లు తాండూరు విద్యుత్ శాఖ డీఈ భాను ప్రసాద్ తెలిపారు. కావున 10వ తేదీన (శుక్రవారం) గౌతాపూర్, జినుగుర్తి, కోటబాస్పల్లి, కరన్ కోట్ 33/11కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మూడు గంటల పాటు విద్యుత్ సరఫరాని నిలిపివేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులను వంద శాతం ఉద్యోగిగా కాకుండా

# ఉద్యోగాల సృష్టికర్తలుగా తీర్చిదిద్దాలి

● జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ ● 30 సంవత్సరాలలో మన దేశాన్ని ప్రపంచ దేశాలలో మొట్టమొదటి స్థానంలో ఉంటది ● విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించాలి : జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్






**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 8) :** నాణ్యమైన విద్యతో పాటు, వృత్తి నైపుణ్య తను పెంపొందించే విధంగా విద్యా విధానం కొనసాగాల్సిన అవసరం ఎంతై నా ఉందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, పూర్వ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం గుండ్లపోచం పల్లిలో జరిగిన ట్రస్మ మొదటి కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రస్మ) అధ్యక్షులు ఎస్.ఎన్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మరియు రిటైర్డ్ ఐఏఎస్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న 30 సంవత్సరాలలో మన దేశాన్ని ప్రపంచ దేశాలలో మొట్టమొదటి స్థానంలో ఉండేటట్లుగా తీర్చిదిద్దడానికి పాఠశాల స్థాయిలోనే బీజం పడాల్సిన అవసరం ఉందన్నారు. నేడు వృత్తిపరమైనటువంటి పనులు చేసేందుకు మన దేశానికి బీహార్ నుంచి కూలీలు ఎలా అయితే వస్తున్నారో... రానున్న రోజులలో ప్రపంచంలోని ప్రతి దేశానికి మన పౌరులు అవసరం ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు వృత్తి నైపుణ్యతను కలిగినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాల్లో ఎక్కడలేని విధంగా మన దేశంలో యువత 60% కంటే ఎక్కువగా ఉందని ఇది సంతోషించదగ్గ విషయమన్నారు. ఇంగ్లీష్ విద్య నేర్చుకోవడం అవసరమే అయినప్పటికీ మాతృభాషను మర్చిపోవడం భావ్యం కాదన్నారు. తాను విద్యాశాఖ కమిషనర్ గా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల స్థితిగతులపై అధ్యాయం చేసిన అంశాలను గుర్తు చేసుకున్నారు. ఇంగ్లీష్ బోధన క్లిష్టతను, సమస్యలను గుర్తించి... రెండు భాషల్లో పుస్తకాలు ఉండాలన్న ఆలోచనతోనే తెలుగు అకాడమీ పుస్తకాలలో రెండు భాషలను ముద్రించామని గుర్తు చేసుకున్నారు.

మన మాతృభాషతో పాటు జర్మనీ, జపనీస్ ఇతర ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లీడ్ ఇండియా 2020 ఆచార్య ఎన్‌బి సుదర్శన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారి కలలు కన్నట్టుగా ప్రతి విద్యార్థిని సైంటిస్ట్‌గా తయారు చేయాలని, తధానుగుణంగా పాఠశాలను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను వంద శాతం ఉద్యోగిగా కాకుండా, ఉద్యోగాల సృష్టికర్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే.అనిల్ కుమార్, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, అసోసియే షన్ ఫౌండర్ కందాల పాపి రెడ్డి, అధికార ప్రతినిధి లయన్ సి.రాంచందర్, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, మీడియా సెల్ కన్వీనర్, మేడ్చల్ జిల్లా ట్రెజరర్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఆరోగ్యం పెంపొందుతుంది

● క్రీడకారులు రాష్ట్రస్థాయికి ఎదగాలి
● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 08 ) : క్రీడల వల్ల మానసిక,ఆరోగ్యం పెంపొందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలోకొందుర్గ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రిబ్బెన కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ద వహిస్తూ క్రీడా కార్పోరేషన్ కి నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. క్రీడలతో యువకులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. క్రీడల వల్ల చదువుపై శ్రద్ద వహిస్తారని తెలిపారు. యువకులు క్రీడలలో రాణించడం వల్లభవిష్యత్తులో ఉద్యోగవకాశాలు అభిస్తాయని అన్నారు. అనంతరం తెలంగాణ ఒలంపిక్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి యువత, విద్యార్థులు అన్ని క్రీడలలో పోటిపడి ఆడడం చాలా గొప్ప విషయం అని అన్నారు. కొందుర్గు యువకులు క్రీడలలో ఉత్సహంగా పాల్గోంటున్నారని తెలిపారు. భవిష్యత్తులోయువకులు క్రీడలలో మంచి గుర్తుంపును రాణించి రాష్ట్ర, దేశ స్థాయిలో విజయాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి రాజేష్ పటేల్, శ్రీదర్‌రెడ్డి, పెంటయ్య,యాదయ్య, రామకృష్ణ, నర్సింహులు, వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు, యువకులు పాల్గోన్నారు.

# రోడ్డు సర్వేను అడ్డుకున్న గిరిజన రైతులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 08) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తండాలో గిరిజన రైతులు సర్వేను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండా పరిసరాల నుండి రెండు రహదారులు ఉండగా కేవలం పచ్చని పంట పొలాలలో వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న తమ నోట్లో మట్టి కొట్టేందుకే రోడ్డు వేస్తున్నారా అని ప్రశ్నించారు. అవసరముంటే ఉన్న రోడ్లను వెడల్పు చేసుకోవాలని సూచించారు. రోడ్డు నిర్మాణం సర్వే పనులను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నిరసన తెలుపడంతో సర్వే అధికారులు, పోలీసులు వెనిదిరిగారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, కౌన్సిలర్ విక్రమ్ రెడ్డి, గిరిజన రైతులు పాల్గొన్నారు.

ప్రజలు ఎవ్వరు కూడ

# సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు జంకొద్దు...

● జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జనవరి 08): ప్రజలు ఎవరు కూడా సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు జంకొద్దని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి తెలిపారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ డీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం సైబర్ జాగృక్త (అవేర్నెస్) దివస్ సందర్భాన, వికారాబాద్ జిల్లా అంతటా (19) పోలీస్ స్టేషన్ల పరిధిల్లో సైబర్ నేరాలపైన ముఖ్యంగా ఈ మధ్యన డిజిటల్ అరెస్ట్ అనే మోసపూరితమైన బెదిరింపుతో అమాయక ప్రజలకు, TRAI (టెలికాం) డిపార్ట్మెంట్, CBI, కస్టమ్స్, నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ల అధికారులమనే పేరుతో ఫోన్లు, వాట్సాప్,టెలిగ్రామ్ కాల్స్ చేసి, అమాయక ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తూ, లక్షల్లో కోట్లల్లో డబ్బుల్ని కాజేస్తున్న నేరగాళ్ల గురించి, నేరాల గురించి, ప్రజలందరిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ, ఇలాంటి సైబర్ నేరగాళ్ల కుతంత్రాలకు జంకొద్దని, నమ్మొద్దని, సైబర్ నేరల పైన అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ఒకవేళ మోసం జరిగిందని భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ helpline 1930 నంబర్‌కు గానీ, www.cybercrime.gov.in ద్వారా పూర్తి వివరాలతో పిర్యాదు చేయాలని ప్రజలందరినీ ఆయన కోరారు.ఇట్టి అవగాహన కార్యక్రమలలో జిల్లా లోని విద్యార్థులు, మహిళలు, యువతీ యువకులు, వ్యాపార వర్గాలు, గ్రామీణ రైతాంగం, సామాన్య ప్రజానీకం పాల్గొన్నారు.




# ఘోర రోడ్డు ప్రమాదం

● బైక్‌ను ఢీకొన్న లారీ
● తల్లి కూతురు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 08): మహేశ్వరం మండలం తుక్కుగూడ ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో తల్లి కూతురు మృతి చెంద గా, ఒకరు తీవ్ర గాయాల పాలయ్యా రు. నాగర్ కర్నూల్ జిల్లా, యెల్లికల్ మండలం, తిమ్మరాసిపల్లికి చెందిన చిత్తారి గోపాల్ ఈనెల 8న బుధవారం ఉదయం 7:30 గంటలకు అతని భార్య చిత్తారి లక్ష్మమ్మ (32) అతని కుమార్తె చిత్తారి విజయ (14) కలిసి తన కూతురు చికిత్స కోసం తమ స్వగ్రామం నుండి హోండా షైన్ బైక్ పై హైదరాబాద్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కి వెళ్తున్నారు. ఉదయం 9:45 గంటలకు వారు తుక్కుగూడ వద్దకు చేరుకోగా, ఆ సమయంలో ఓ లారీ డ్రైవర్ వెనుక వైపు నుండి అతివేగంగా నిర్లక్ష్యంగా వచ్చి చిత్తారి గోపాల్ బైక్ ఎడమవైపు దూసుకెళ్లాడు. దీంతో వారు కింద పడిపోవడంతో లారీ వెనక టైరు అతని భార్య, కూతురి ముఖాలపై పడి తల్లి కూతురు అక్కడికక్కడే మృతి చెందాగా, గోపాల్ కుడికాలు, మోకాలు, కుడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, మృతులను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తన భార్య, కూతురు మృతికి కారణమైన లారీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని గోపాల్ ఫిర్యాదుతో పహాడి షరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌తో సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


మేడ్చల్ నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్‌తో క్యాలెండర్ ఆవిష్కరణ

# వైభవంగా సూర్య 2025 దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సూర్య దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ వైభవంగా ఆవిష్కృతమైంది. మేడ్చల్ జిల్లా సూర్య ప్రతినిధి పన్నాల బాల్ రెడ్డి సారథ్యంలో జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధుల చేత మండలాల సూర్య రిపోర్టర్లు నర్సయ్య గౌడ్, కర్రె గణేష్, తాటికొండ రవి గౌడ్, ఆవిష్కరింపజేశారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, షామీర్పేట్ గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, కీసర సెరినిటి పాఠశాల, తుంకుంట మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ రాజ్ పుత్ పూజా భరత్ సింగ్, మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి, ఘట్ కేసర్ మండల బిజెపి సీనియర్ నాయకులు పెద్దోల సాయిలు, కీసర మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు చీర వినోద్ కురుమలతో నూతన క్యాలెండర్ ఆవిష్కరించగా  కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ వంగ పెంటా రెడ్డి, వనందాస్ మురళి గౌడ్, రామిడి శశిధర్ రెడ్డి, జేరిపోజుల నర్సింలు,  ర్యాకల రాజేంద్ర ప్రసాద్, తూము వేణు గోపాల్, తూము శ్రీశైలం, కీసరి భాను చందర్ పలువురు పాల్గొన్నారు.


పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావు కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ


షామీర్ పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్‌తో క్యాలెండర్ ఆవిష్కరణ


మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో నేటి సూర్య దినపత్రిక క్యాలెండర్ 2025  ఆవిష్కరణ


మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు బెలిదె రమేష్ గుప్తాతో సూర్య 2025 నూతన క్యాలండర్ ఆవిష్కరణ


కీసర సెరినిటీ పాఠశాల యాజమాన్యంతో నూతన 2025 సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ


కీసర మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు చీర వినోద్ కురుమతో నూతన 2025 సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ


ఘట్కేసర్ మండల బిజెపి సీనియర్ నాయకులు పెద్దోల సాయిలుతో సూర్య 2025 క్యాలెండర్ ఆవిష్కరణ


మూడు చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాం రవితో క్యాలెండర్ ఆవిష్కరణ


తూముకుంట మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ భర్త రాజ్ పుత్ భరత్ సింగ్‌తో క్యాలెండర్ ఆవిష్కరణ

# నక్ష బాట మాయం...

- పల్లె ప్రకృతి వనం అక్రమ కబ్జా చేసిన రియల్ వ్యాపారులు

-అధికారులు రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ అక్రమ కబ్జాలంటున్న గ్రామస్తులు



మొయినాబాద్ మేజర్ న్యూస్ : మొయినాబాద్ మండలంలోని గ్రామాల్లో రియల్ వ్యాపారుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది పట్టా భూములకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములకు లక్ష బాటలకు రక్షణ లేకుండా పోయిందని మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వివరాలకు వెళ్తే పెద్ద మంగళారం గ్రామానికి అనుబంధ గ్రామమైన చిన్న షాపూర్ గ్రామ పరిధిలోని సర్వే 370. 371 లో నుండి గ్రామానికి మరో అనుబంధ గ్రామమైన అమీర్ గూడ నుండి మొయినాబాద్ మండల కేంద్రానికి నక్ష బాట పూర్వకాలం నుండి ఉంది అయితే ఆ నక్షబాటకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు అయితే ఇదే ప్రభుత్వ భూమికి ఆనుకొని అక్రమంగా వెలసిన ప్రీమియర్ కసా బ్లాక్ ప్రవేట్ వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వ భూమిపై నక్షబాటపై కన్ను వేసి లక్ష బాటను పూర్తిగా కబ్జా చేసి పల్లె ప్రకృతి వనాన్ని కబ్జా చేసి హరితహారం లో భాగంగా నాటిన చెత్తను సైతం జెసిబి సాయంతో తొలగించారు అది గమనించిన చిన్నషాపూర్ గ్రామస్తులు బుధవారం సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి ని ఆపివేసి మండల తాసిల్దార్ గౌతం కుమార్ కు ఫిర్యాదు చేశారు షాపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ నక్షబాట అక్రమ కబ్జాకు గురైతుందని రెండు గ్రామాల మధ్య సంబంధాలు పూర్తిగా బందైతున్నాయని ప్రవేట్ వెంచర్నిర్వహకులు అక్రమ కబ్జా చేస్తున్నారని పలుమార్లు గత ప్రభుత్వ అధికారులకు పెద్దమంగళ గ్రామ సర్పంచులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోయారు అనుబంధ గ్రామాల్లో అభివృద్ధి చేయకుండా మాకు ఉన్న మా గ్రామాలకు ఉన్న రోడ్లను పల్లె ప్రకృతి వనాలను కబ్జాకు గురికాకుండా కాపాడమని వారు కోరారు నక్ష బాట కబ్జా చేసి పల్లె ప్రకృతి వనంలో నాటిన చెట్లను తొలగించిన ప్రైవేటు వెంచర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని నక్ష బాటను ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆయనకు విన్నవించారు





**తాసిల్దార్ గౌతమ్ కుమార్...**



పెద్ద మంగళారం రెవెన్యూ పరిధిలో నీ సర్వే నంబర్ 370 371 లో నుండి చిన్న షాపూర్ గ్రామానికి ఉన్న నక్ష బాట పల్లె ప్రకృతి వనంలోని చెట్లను తొలగించిన వ్యక్తులపై చర్యల కొరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి సర్వే చేయించిన తర్వాత అక్రమంగా ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చిన్న షాపూర్ గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు తాసిల్దారును కలిసిన వారిలో మాజీ వార్డు సభ్యుడు ప్రవీణ్ గౌడ్ , జగన్ రెడ్డి మహేందర్ రెడ్డి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

★కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కందుకూరు,మేజర్‌న్యూస్ ( జనవరి 08): రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండలం పులిమామిడిలో చీకటి వెంకటేశ్వరస్వామి, పులమామిడి–కోళ్ళపడకల్ రోడ్డుకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు బుధవారం కెఎల్‌ఆర్‌కు మర్యాదపూర్వకంగా కోరారు. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధికి కృషి చేస్తుందని, రోడ్లు భవనాల శాఖ మంత్రికి దృష్టికి తీసుకెళ్ళె విధంగా కృషి చేస్తాని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేఎల్‌ఆర్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు బుక్క పాండురంగారెడ్డి, వత్తుల నారాయణ,. జి.మల్లయ్య,పి.రవి,కె.బాబురెడ్డి ఉన్నారు.

# విద్యుత్ సరాఫరాకు అంతరాయం

కొందుర్గు ,మేజర్ న్యూస్ ( జనవరి 08 ) : మండల కేంద్రంలోని ఉత్తరాస్‌పల్లి 33 కేవిపి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మత్తులు చేయన్నుట్లు బుదవారం విద్యుత్ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రేగడి చిల్కమర్రి, ముట్పూర్, చుక్కమెట్టు, టేకులపల్లి, బైరంపల్లి, మహదేవ్‌పూర్ గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరాఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ రవికుమార్ తెలిపారు.

## విద్యార్థులు ఉపాద్యాయుల వేళ : విద్యుత్ అధికారి రవికుమార్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 08 ) : కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుదవారం ఘనంగా జరుపుకున్నారు. కలెక్టరగా రేహాన్, డిఈఓ,గిరిజలు, ఎంఈఓ అమూల్యలు పాల్గోన్నారు. ఈ సందర్బంగా డిఈఓ మనిషా మాట్లాడుతూ... ఉపాద్యాయులు పాఠ్య ప్రణాళికను సిద్దం చేసుకుని దాని ప్రకారం విద్యార్థులకు విద్య భోదన చేయాలని సూచించారు, పాఠశాల ప్రదానోపాద్యాయులు మశ్రత్ మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాద్యాయులుగా మారి విద్యార్థులకు విద్య భోదన చేశామని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే శక్తి ఒక ఉపాద్యాయునికి సాద్యం అవుతుందని అన్నారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను ఉపన్యసించారు. ఒక టీచర్ విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడంలో ఎంత కష్టపడతారో విద్యార్థులు తెలుసుకున్నాము అని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

# ఇష్టం వచ్చినట్లు క్లీనిక్‌లు పెట్టుకుంటే చర్యలు తప్పవు

## డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా॥ విజయలక్ష్మీ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు గ్రామాలలో క్లీనిక్‌లను ఏర్పాటు చేసి సొంత వైద్యం చేస్తామంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి హెచ్చరించారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం, బూర్గుల గ్రామాలలో ఆకస్మిక తనిఖీ చేసిన వైద్యాధికారులు అనుమతులు లేకుండా కొనసాగుతున్న పలు క్లీనిక్‌లను గుర్తించారు. ఇందులో భాగంగా కమ్మదనం గ్రామంలో క్లీనిక్ ఏర్పాటు చేసి వైద్యం చేస్తున్న రమేష్ అనే వ్యక్తిని క్లీనిక్ మూసి ఉండడంతో అధికారులు అనుమతుల గురించి ఫోన్ ద్వారా ప్రశ్నించారు. ప్రాథమిక వైద్యం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా రమేష్ క్లీనిక్ నిర్వహిస్తున్నారని గుర్తించిన వైద్య అధికారులు వెంటనే చైత్ర క్లీనిక్ బోర్డును తొలగించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా సరైన విద్యార్హత లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేయకూడదని అధికారులు సూచించారు. ఈ విషయంలో పూర్తి స్థాయి విచారణ జరిపి వైద్యం చేసేందుకు అతనికి ఉన్న అర్హతలను పరిశీలిస్తామని తెలిపారు.



# నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు చెక్ : ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : వాహనదారులు తూచా తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించినట్లయితే ప్రమాదాలు పూర్తి స్థాయిలో నివారించేందుకు అవకాశం ఉంటుందని షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బీఏఎం డిగ్రీ కళాశాల, విజ్ఞాన డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారుల భద్రత మహోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ రహదారులపైకి వచ్చినప్పుడు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ద్వారా చిన్న ప్రమాదం జరిగినా పెద్ద ఎత్తున నష్టం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, ట్రిపల్ రైడింగ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపరాదని, దాని వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వకూడదని, ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. చదువుకున్న యువత ఆలోచించి ట్రాఫిక్ నిబంధనలను అందరు పాటించే విధంగా సమాజంలో చైతన్యం కల్పించే విధంగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.



# పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

★ పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి

★ రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు నర్సింహ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 08) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రాందాస్, మంచాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి చేతుల మీదుగా పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏ గ్రేడ్ కాంట్రాక్టర్ల డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



జిల్లా ఏ గ్రేడ్ కాంట్రాక్టర్ల డైరీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు.



డైరీ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 08) : ఏ గ్రేడ్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఏ గ్రేడ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు జీ.సీ.రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎస్.బీ.ఆర్ గార్డెన్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏ గ్రేడ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏ.మహేందర్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏ గ్రేడ్ కాంట్రాక్టర్‌ల డైరీ, క్యాలెండర్‌ను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు జీ.సీ.రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టర్లు అందరూ వెండర్ విధానాన్ని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. ప్రతి ఒక్క కాంట్రాక్టర్ రాష్ట్రంలో గాని జిల్లాలో గాని సభ్యత్వం తీసుకొని ముందు వరుసలో ఉండాలని చెప్పారు. కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని. దానికి తోడు వెండర్ విధానంలో ఉన్నటువంటి లోటుపాట్లను సవరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన లైసెన్స్ విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించాలన్నారు. అనంతరం కాంట్రాక్టర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆలూరి మహేందర్, ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, కోశాధికారి కనకాచారి, ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నామిని వెంకటేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగయ్య, పెద్ద పుల్లారావు, వి.సత్యనారాయణ, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించాలి

- సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజీ సాయిలు గౌడ్ డిమాండ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 08)ః రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజీ సాయిలు గౌడ్ డిమాండ్ చేశారు. మూడు చింతలపల్లి మండలం రెవెన్యూ సర్వే నంబర్ 16లో ఉన్న 2 ఎకరాలు 30 గుంటల వ్యవసాయ భూమిని గూదే బిక్షపతి నుంచి అతని తమ్ముడు గూదే మల్లేష్ పేరిట ధరణిలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో విచారణ చేపట్టి బిక్షపతికి రావలసిన భూమి అతని పేరుతో రికార్డులను సరిదిద్దాలని, హక్కు పత్రాలను అందజేయాలని కోరారు. ఈ మేరకు మూడు చింతలపల్లి తహసిల్దార్ వెంకట నరసింహారెడ్డికి మెమోరండం సమర్పించడం జరిగినట్లు తెలిపారు.

# తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా కమిటీ ఏర్పాటు

- పృథ్వీ అధ్యక్షుడిగా నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి 08)ః తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పృథ్వీ నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం నూతన కమిటీని ప్రకటించారు.

కమిటీ వివరాలు:

అధ్యక్షుడు: పృథ్వీఅసోసియేట్ అధ్యక్షులు: నవీన్ రెడ్డి, సంపత్ఉపాధ్యక్షులు: సునీల్, దుర్గాభవాని, శెర్వాల్ నాయుడుఆర్గనైజింగ్ కార్యదర్శి: సైదిరెడ్డికార్యదర్శులు: చంద్రకళ, నవీన్, మహేందర్, అభిలాష్సంయుక్త కార్యదర్శులు: బలరాం, వినయ్, రవి, విజయ్ కుమార్కోశాధికారి: శ్యామ్ సన్వాల్కార్యవర్గ సభ్యులు: మహేందర్, వినయ్, నరసింహ, రతన్ రాజాఈ కార్యక్రమానికి తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక హాజరై, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఇవే కాకుండా, టిజిటిఏ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు రాజేష్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్



ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు

కొడంగల్, జనవరి 8 (మేజర్‌న్యూస్): కొడంగల్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు ఢిల్లీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఢిల్లీలోని సింహపూరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏఐసీసీ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేశ లిలోథియా తరపున బుధవారం ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహపూరి ఎన్నికల ప్రచారంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.




# ఉగ్రవాద అంతానికి రాజకీయ పక్షాలన్నిఏకం కావాలి

★ కె.రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 8)ః దేశ రక్షణ సమౌక్యత కోసం రాజకీయ పక్షాలన్ని ఏకమై ఉగ్రవాద మూలాల అంతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మాజీ సర్పంచుల సంగం నేతమాజీ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం దోమ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రార్థన సమయంలో వికారాబాద్ జిల్లా వీర జవాన్ల సంగం నాయకులు రాకొండ గురునాథ్ రెడ్డి, లింగామయ్యల ఆధ్వర్యంలో చత్తిస్గడ్ బీజపూర్ జిల్లాలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన ఏనమిది గురు వీర జవాన్లకు ఏర్పాటు చేసిన నివాళుల కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ దేశం నలు మూలల్లో త్రివిధ దళాల భద్రత నడుమ మనం క్షేమంగా ఉన్నామని కానీ దేశ బోర్డర్లో ఉంటున్న సైనికులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వారి కుటుంబాలు వీదిన పడుతున్నాయని అందుకు రాజకీయ పక్షాలాన్ని ఏకమై ఉగ్రవాదుల నిర్మూలన్న కోసం కేంద్రం తీస్కుంటునం పలు జాగ్రతలకు సపోర్ట్ చేయాలనీ అన్నారు. దేశ రక్షణ విషయంలో సంఘు టీత నిర్ణయాలు తీసుకోవాలని ప్రతి పౌరుడు దేశ రక్షణ కు తన వంతు కృషి చేయాలన్నారు. మాజీ సైనికులు గురునాథ్ రెడ్డి లింగమయ్యాలుమాట్లాడుతూ దేశ రక్షణలో మేము విధులు నిర్వహించామని మా బాధలు అనేకంగా ఉంటాయని తోటి సైనికులు ఉగ్రవాదుల దాడిలో అమరులు అవుతుంటే చాలా బాధ గా ఉంటుంది అని ఆవేదన వ్యక్త పరిచారు. అన్ని పార్టీలు కలిసి దేశ రక్షణ విషయంలో తగిన చొరవ తీసుకోని ఉగ్రవాదుల ఏరి వెతకు కృషి చేస్తూ అమరుల కుటుంబాలను అన్ని రకాల ఆదుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేంద్ర రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో వుంటూ దేశ రక్షణ కోసం ముందు ఉండేలా ఉత్సాహం చూపాలన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు బంగ్లా యాదయ్య గౌడ్, ఉపాధ్యాబృందం విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం అమరజవాన్లకు నివాళులు అర్పించి వారి సేవలకు గుర్తుగా రెండు నిముషాలు మౌనం పాటించారు.

# ముగిసిన రంగారెడ్డి జిల్లా మహిళల ఖో ఖో శిక్షణ శిబిరం



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 08)ః దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో 5రోజులు శిక్షణ శిభిరం నిర్వహించారు. శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటయ్య, క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని దీవించారు. వరంగల్లో నిర్వహించే ఖో ఖో పోటీలలో జిల్లాకు పతకాలు తేవాలని ప్రసంగించారు.క్యాంపు ముగింపు కార్యకమానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శకుంతల చెన్నారెడ్డి క్యాంపు దాతలు టీ . వెంకట్ రాములు కె.చెన్నారెడ్డి పి.బందయ్య,జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం రూప్ సింగ్, శివకుమార్, రాజు,రాము, క్యాంపు ఇంచార్జ్ పి. ఇ. టీ. గోపాల్ గ్రామ పెద్దలు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవి పాఠశాలలో రాత్రి భోజనం చేసిన అధికారులు



.కేజీబీవీ స్కూల్ రాత్రి భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీవో మహేష్ బాబు, విద్యాధికారి వెంకట్

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 08)ః దోమ మండల కేంద్రంలో ఎస్సీ హాస్టలను, కేజీబీవి పాఠశాలలో రాత్రి భోజనం పరిశీలించారు. మండల పరిధిలోని గూడుర్ ప్రభుత్వ పాఠశాలను దోమ ఎంపీడీవో మహేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి అధికారులు మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల అభివృద్ధికై ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.